# పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలి..

## రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ డైరెక్టర్ చిన్మయ్ కుమార్



మాట్లాడుతున్న చిన్మయ్ కుమార్

**దిశ, యాదాద్రి భువనగిరి ప్రతినిధి :** ప్రజా సంక్షేమాన్ని ఉద్దేశించి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సామాజిక భద్రత పథకాలను ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరూ బ్యాంకుల ఖాతా ఉండడం ద్వారా సామాజిక పథకాలు పొందగలుగుతారని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ డైరెక్టర్ చిన్మయ్ కుమార్ అన్నారు. బుధవారం బొమ్మలరామారంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో కెనరా బ్యాంకు సౌజన్యంతో జిల్లా లీడ్ బ్యాంక్, సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ (SST) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత " జన సురక్ష ఇన్సూరెన్స్ పథకాల పై అవగాహన "కార్యక్రమంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జీఎం ఎం. సుప్రభాత్, ఏజీఎం లక్ష్మీ శ్రావ్యలతో కలిసి ఆయన పాల్గొన్నారు.ప్రతి ఒక్కరూ బ్యాంకుల ద్వారా చిన్న మొత్తాలను పొదుపు చేయడం అలవాటు చేసుకుంటే భవిష్యత్ అవసరాలు తీర్చడానికి ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ జీఎం కె. కృష్ణ శర్మ, ఎస్బీఐ ఏజీఎం సతీష్, టిజిబి ఆర్ ఎం ఆశలత, ఎల్డీఎం శివరామకృష్ణ, ఎస్ఎస్టి సిఎఫ్ఎల్ పిడి వి. ఆంజనేయులు, అడిషనల్ డీఆర్డీఓ జంగారెడ్డి, డిపిఎం ప్రభాకర్, పిఎసిఎస్ చైర్మన్ గూదే బాల నర్సయ్య, ఎంపీడీవో రాజా త్రివిక్రమ, ఏపిఎం రమణ, ఎస్ ఎస్ టి సి ఎఫ్ ఎఫ్ ఎల్ స్టేట్ కోఆర్డినేటర్ అశోక్, డిస్టిక్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, మండల మహిళా సమాఖ్య స్వప్న, మండల సిబిఐ,టిజిబి బ్యాంకు మేనేజర్లు అంజన్ కుమార్, పి.శిల్ప, కీసర ఆర్థిక అక్షరాస్యత కేంద్రం మండల కోఆర్డినేటర్ ఎల్ల బోయిన విశ్వనాథ్, నాగరాజ్, కౌన్సిలర్లు ఉమ,భాను, నవీన్, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.